విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము

పత్రికా ప్రకటన తేదీ.30-11-2017.

## లైన్స్‌క్లబ్‌వారి సహకారంతో ట్రాఫిక్ పోలీస్ వారి ట్రాఫిక్ అవగాహనా సదస్సు

ది.30.11.2017వ తేది ఉదయం 09.30 గంటలకు విజయవాడ లైన్స్‌క్లబ్‌వారి ఆద్వర్యంలో మాచవరం నందు గల ఎస్.ఆర్.ఆర్ అండ్ సి.వి.ఆర్ జూనియర్ కాలేజ్ ఆవరణంలో విజయవాడ నగర ట్రాఫిక్ పోలీస్‌వారిచే ట్రాఫిక్ అవగాహన సదస్సును నర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ట్రాఫిక్ ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్.చలపతిరావు గారు మరియు లైన్స్‌క్లబ్ సభ్యులు శ్రీ జాస్తి ప్రసాద్, శ్రీ మిరియాల వెంకటేశ్వర రావు, శ్రీ డి.కైలాస రావు, కాలేజ్ ప్రిన్స్‌ఫల్ శ్రీ ఎమ్.రాజారావు గారు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు మాట్లాడుతూ... విజయవాడ నగరం నందు ఈ సంవత్సరం సుమారు 1450 రోడ్డు యక్సిడెండ్‌లు జరిగినట్లు దీనిలో 450 మంది చనిపోయినట్లు వీరిలో ఎక్కువ మంది యువకులు చనిపోయినట్లు చెప్పడంజరిగింది. ఈ రోడ్డు ప్రమాదాలలో ఎక్కువ మంది విధ్యార్థులు చనిపోవుటకుగల కారణం వీరు సరైన ట్రాఫిక్ రూల్స్‌పాటించకుండా డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా బైకులను నడుపుటం, హెల్మట్ లేకుండా వాహనాలను నడుపుటవలన ఈ రోడ్డు యాక్సిడెంట్‌లు జరిగాయని ఈ సందర్భంగా ఏసిపిగారు వారికి తెలియజేశారు. ముఖ్యంగా యువత 18 సంవత్సరాలు నిండిన వారు తప్పకుండా డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, మందు త్రాగి బైక్ నడుపుతూ పట్టుబడిన వారికి జైలు శిక్ష విదించడం జరుగుతుంది దీని వలన విధ్యార్థి భవిష్యతు అందకారం అవుతుంది అని కావున విద్యార్థులు తప్పని సరిగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్.చలపతిరావు గారు మాట్లాడుతూ.. వివిధ రకాల ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గురించి మరియు బ్లాక్‌స్పాట్స్ గురించి విధ్యార్థులకు అవగాహన కలిగించారు.

ఈ కార్యక్రమంలో లైన్స్‌క్లబ్ మరియు కళాశాల ప్రిన్స్‌ఫల్‌గారు మాట్లాడుతూ ప్రతి విధ్యార్థి ట్రాఫిక్ రూల్స్ పట్ల అవగాహన కలిగి ఉండాలని ప్రతి ఒక్కరు పాటించాలని, ప్రమాదలు జరుగకుండా జాగర్తపడి తమ గమ్యస్తానాలకు సురక్షితంగా చేరాలని విజయవాడను ప్రమాద రహిత నగరంగా తీర్చి దిద్దాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏ.సి.పి శ్రీ డి.శ్రావణ్ కుమార్ గారు, ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎన్.చలపతిరావు గారు మరియు లైన్స్‌క్లబ్ సభ్యులు శ్రీ జాస్తి ప్రసాద్, శ్రీ మిరియాల వెంకటేశ్వర రావు, శ్రీ డి.కైలాస రావు, కాలేజ్ ప్రిన్స్‌ఫల్ శ్రీ ఎమ్.రాజారావు గారు, ఎస్ఐలు మరియు ట్రాఫిక్ సిబ్బంది విధ్యార్థులు పాల్గొన్నారు.

-- XX --